ప్రజాశక్తి
శుక్రవారం 24 మార్చి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమం

భగత్‌సింగ్ వర్ధంతిలో వక్తల పిలుపు • వాడవాడలా నివాళి

విజయవాడ వాంబేకాలనీలో..

మచిలీపట్నం ఎల్ఐసి కార్యాలయం వద్ద

ప్రజాశక్తి - యంత్రాంగం : సామ్రాజ్యవాదుల దోపిడీకి, ప్రజల మధ్య విద్వేషాలు రగిలించే ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు భగత్‌సింగ్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. అదాని, అంబానీ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర సర్కారుపైన మతోన్మాదాన్ని, విద్వేషాన్ని రెచ్చగొడుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి విధానాలపై పోరాడటమే భగత్ సింగ్‌కు అర్పించే నిజమైన నివాళి అన్నారు. సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ వాంబే కాలనీలో ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం నేతలు బాబూరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేట్ విధానాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. విజయవాడ వన్‌టౌన్‌లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు భగత్‌సింగ్‌కు నివాళులర్పించారు. కృష్ణలంక 21, 22 డివిజన్లతోపాటు రాణిగారితోట సెంటర్, రామలింగేశ్వర్‌నగర్ పడవుల రేవు సెంటర్ తదితర ప్రాంతాల్లో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. మొగల్రాజపురంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విస్సన్నపేటలో సిపిఎం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నేతలు నివాళులర్పించారు. నందిగామ, వత్సవాయి, కంచికచర్ల, పెనుగంచిప్రోలులో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. జగ్గయ్యపేటలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్నకుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. జెవివి ఆధ్వర్యంలో కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్‌లో సభ నిర్వహించారు. భగత్‌సింగ్ సుఖదేవ్ రాజ్‌గురులపై తీసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం ఎల్ఐసి కార్యాలయం వద్ద ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నంతోపాటు పెనమలూరు మండలం యనమలకుదురు, బంటుమిల్లి గుడివాడ తదితర ప్రాంతాల్లో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

పూర్తి వివరాలు లోపలి పేజీల్లో

విజయవాడ కృష్ణలంకలో...

పంచుమర్తి గెలుపుతో

టిడిపి సంబరాలు

పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం
బాణాసంచా కాల్చి విజయోత్సవాలు

విజయవాడ బెంజిసర్కిల్ వద్ద విజయోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్, భవానీపురం, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ రూరల్, జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, అవనిగడ్డ, చల్లపల్లి, మొవ్వ : ఎంఎల్ఎల కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధా ఊహించని విజయాన్ని కైవసం చేసుకున్నారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఆమె 23 ఓట్లతో ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. దీంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలోని టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గురువారం సాయంత్రం పలుచోట్ల సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి కేక్‌లు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. విజయవాడ భవానీపురం శివాలయం సెంటర్లో డివిజన్ అధ్యక్షులు యేదుపాటి వెంకటరమణి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు. ఎంఎల్ఎ బొండా ఉమా పిలుపుమేరకు ఆ పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు పాల్గొన్నారు. న్యూ రాజరాజేశ్వరిపేటలోని టిడిపి కార్యాలయంలో నాగ వంశ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. టిడిపి తూర్పు ఎంఎల్ఎ గద్దె రామమోహనరావు పిలుపుమేరకు పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చాయి. నత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి కాంతిశ్రీ, గద్దె ప్రసాద్ పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపల్ స్టేషన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కంచికచర్ల టిడిపి కార్యాలయంలో వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోగంటి బాబు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. జగ్గయ్యపేట బంగారు కోట్ల సెంటర్ వద్ద మాజీ ఎంఎల్ఎ, శ్రీరాం తాతయ్య బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. పంచమర్తి అనురాధ శాసనమండలి సభ్యురాలుగా ఎన్నిక కావడం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. చల్లపల్లి సెంటరులో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సందడి చేశారు.టిడిపి మండల అధ్యక్షులు, వైస్ ఎంపిపి మోర్ల రాంబాబు, మాజీ అధ్యక్షులు నిడమానూరి దిలీప్ పాల్గొన్నారు. అనురాధ విజయం పట్ల టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల

(మిగతా 6లో)

అనేక పదవులను అలంకరించిన అనురాధా

ప్రజాశక్తి-విజయవాడ : అనూహ్య రీతిలో టిడిపి తరపున ఎంఎల్‌సిగా ఎన్నికైన పంచుమర్తి అనురాధ 2000-2005లో విజయవాడ నగర మేయర్‌గా పనిచేశారు. మేయర్ పదవికి ప్రత్యక్ష పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. అనురాధా మేయర్‌గా ఎన్నికైన సమయంలో కౌన్సిల్‌లో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. ఆ తర్వాత టిడిపి-బిజెపి (అలయన్స్), సిపిఎం, సిపిఐ సభ్యులున్నారు. ఆమె హయాంలో విఎంసి కమిషనర్‌గా ప్రవీణ్‌ప్రకాష్ పనిచేశారు. ప్రస్తుతం అనూరాధ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పని చేశారు. బిసి సామాజికవర్గానికి చెందిన ఆమె ఎంఎల్‌సిగా ఎన్నికకావడం పట్ల టిడిపి మాజీ ఫ్లోర్‌లీడర్, అర్బన్ పార్టీ నాయకులు కొట్టేటి హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ఉగాది సాంస్కృతికోత్సవం

విజయవాడలో జాషువా సాంస్కృతిక వేదిక తదితర కళా సంస్థల ఆధ్వర్యాన బుధవారం ఉగాది సాంస్కృతిక సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. 800 మంది కళాకారులు పాల్గొన్నారు. చిత్రకళా ప్రదర్శన, విచిత్ర వేషధారణ, సినీ పాటల కచేరి, జానపద నత్యాలు, కవి సమ్మేళనం, ప్రజాపాటకు కూచిపూడి నత్య నీరాజనం, మ్యాజిక్ షో, వేమనపై చిత్రకళ పుస్తక ఆవిష్కరణ, రాజ్యాంగ శ్రవణం, ఉగాది విందు భోజనం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.

వార్త,చిత్రాలు 4వ పేజీలో

పిడుగుపడి వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి - పెదపారుపూడి, గుడ్లవల్లేరు : కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో గురువారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. పెదపారుపూడి మండలం భూషణగుళ్ల గ్రామంలో పిడుగుపడింది. దీంతో వరి కుప్ప దగ్ధమైనట్లు తహశీల్దారు వి.నాగభూషణం తెలిపారు. భూషణగుళ్ల గ్రామంలోని కొల్లి శ్రీనివాసరావు అనే రైతు పొలంలో పిడుగు పడి రెండెకరాల వరి కుప్ప దగ్ధమైనట్లు పేర్కొన్నారు. దీంతో సుమారు రూ.70 వేల ఆస్తి నష్టం జరిగిందన్నారు. వర్షం కారణంగా గుడ్లవల్లేరు మండలంలో వడ్లమన్నాడు - భీమవరం వెళ్లే రాష్ట్ర రహదారి జలమయమైంది.

భూషణగుళ్లలో దగ్ధమైన వరికుప్ప

వడ్లమన్నాడు - భీమవరం రహదారిపై వర్షం నీరు



యాడ్ డిజైనర్ కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు అడ్వర్టయిజ్‌మెంట్ డిజైనర్ కావలెను
అర్హత : తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కంపోజ్, ఫొటోషాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ లలో వర్క్ చేయగలగాలి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు : 94900 99212, 94900 99205
ప్రజాశక్తి భవన్
అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమం

భగత్‌సింగ్ వర్ధంతిలో వక్తల పిలుపు

విజయవాడలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివికృష్ణ

విస్సన్నపేటలో కాగడాలతో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : సామ్రాజ్యవాదుల దోపిడీకి, ప్రజల మధ్య విద్వేషాలు రగిలించే ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు భగత్‌సింగ్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. అదాని, అంబానీ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర సర్కారుపైన మతోన్మాదాన్ని, విద్వేషాన్ని రెచ్చగొడుతున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి విధానాలపై పోరాడటమే భగత్ సింగ్‌కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి కార్యక్రమాలు గురువారం విజయవాడ వాంబే కాలనీలో జరిగాయి. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేట్ విధానాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ భగత్‌సింగ్, స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి విఘాతం కలిగించే రీతిలో కేంద్రంలోని పాలకులు అదానీ, అంబానీ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. మత విద్వేషాన్ని రగిల్చి పబ్బం గడుపుకుంటున్నారని, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని, మన దేశాన్ని మరో మతోన్మాద దేశంగా మార్చడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈవిధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు అరించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నేతలు కే.దుర్గారావు, ఎస్.కే.పీర్ సాహెబ్, ఓంకార్, అప్పన్న, రంగస్వామి, మురళి, రవి, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో కాగడాల ప్రదర్శన

విస్సన్నపేట : విస్సన్నపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం, ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, నాయకులు పులిబల్ల ఏడుకొండలు, సునీల్, హర్ష, వీరబాబు, నాగరాజు, బాబు, తిరుమల వెంకటేశ్వరరావు, వినోద్, పి.బాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ:** కృష్ణలంక 21, 22 డివిజన్లతో పాటు రాణిగారితోట సెంటర్, రామలింగేశ్వర్‌నగర్ పడవుల రేవు సెంటర్ తదితర ఏరియాల్లో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, జి.రామన్న, పుప్పాల కృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెవి రమణ, కె శివాజి, వి గోపి, పి శ్రీరాములు, టి రమణ, డివైఎఫ్ఐ నాయకులు బత్తుల ఉమామహేశ్వరరావు, కొండా,శివాజి, నోహిత్ కష్ణ, కొప్పిశెట్టి శ్రీనివాసరావు, సుంకర నాయుడు, కరీమ్, గోపి, కార్తీక్, రవి, జగదీష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయిలో భగత్‌సింగ్‌కు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి బి.రాము, సీనియర్ నాయకులు సిహెచ్.హనుమంతరావు సిపిఎం మండల కార్యదర్శి టి.రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** ఎస్‌ఎఫ్ఐ కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటాలకు ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏం.సోమేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు జి.గోపినాయక్, కంచికచర్ల ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్. బాషా దితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట పట్టణంలోని నారాయణ స్కూల్ నుండి బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్నకుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏం.సోమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.గోపినాయక్, ఐద్వా డివిజన్ కార్యదర్శి సోమోజు నాగమణి, ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్ష , కార్యదర్శులు రాజు, ఎస్.ప్రణయ్ తేజ, సిఐటియు మండల కార్యదర్శి గౌస్, డివైఎఫ్ఐ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** జెవివి కొండపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రాంతి హైస్కూల్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ల మురళీమోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, సర్ధార్, సాహెబ్, ఎస్ నాగరాజు, డేవిడ్‌రాజ్, మాజీ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ పాల్గొన్నారు. భగత్‌సింగ్ సుఖదేవ్ రాజ్‌గురులపై తీసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ భగత్‌సింగ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కారొరేటర్ బోయి సత్యబాబు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు, 53వ డివిజన్ కార్యదర్శి కె.అంజిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, బాబు, గజ్జి పెద్దిరాజు, కొండలు, అంకుల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్డులో జరిగిన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.గోపాల్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు, శాఖ కార్యదర్శి సయ్యద్ ఖాసిం, బత్తుల వెంకటేశ్వర్లు, ఉప్పు శీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, డివైఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి జక్కులూరి రవి, ఎస్‌ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** మొగల్‌రాజపురంలో జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ మొగల్‌రాజపురం అధ్యక్షులు కరీం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ పాల్గొన్నారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యనమలకుదురులో విద్యార్థి యువజన సంఘాల మండల నాయకుడు పి.క్రాంతి పాల్గొన్నారు.

నందిగామలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

యనమలకుదురులో...

జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేట నుండి మియాపూర్‌కు బస్సు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నుండి హైదరాబాదు మియాపూర్ వరకు నూతన బస్ సర్వీస్‌ను ఎన్టీఆర్ జిల్లా ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్ఎం ఎంవై దానం, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు జగ్గయ్యపేట నుంచి బయలుదేరి ఉదయం 11 గంటలకు మియపూర్ చేరుకుంటుందని, రాత్రి 9:30 గంటకు మియాపూర్ నుండి బయలుదేరి జగ్గయ్యపేట మీదుగా పెనుగంచిప్రోలు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం తెలిపారు.

ఘర్షణలో ఒకరు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు ఘర్షణ తలెత్తడంతో కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేసుకున్నారు. పుల్లయ్య చేతిలో ఉన్న ఇనుప గడ్డ పలుగుతో సాయిచంద్‌పై దాడి చేశాడు. గాయాలైన సాయిచందును ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, ముస్తాబాద
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 24/2022-23 **తేది:23-3-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామపంచాయతీ నిర్వహణలో వున్న నీటి సరఫరా, వీధిలైట్లు రిపేర్లు నిర్వహణ, స్వీపర్లుగా పనిచేయుటకుగాను 2023-24 సం॥నకు అనగా ది.1-4-2023 నుండి ఒక సంవత్సర కాలము పనిచేయుటకు ఈ క్రింది తెల్పిన వ్యక్తుల సేవలు కాంట్రాక్టు పద్ధతిన ది. 29-03-2023వ తేదీ మధ్యాహ్నం 2.00 గం.లకు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడవు. టెండర్లు ఏ కారణము చూపక ఏ కారణం తెలుపకనే రద్దు చేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన వ్యక్తులు	పని కాలము	ధరావత్తు
1.	నీటి సరఫరా నిర్వహణ	2 (ఇద్దరు)	2023-24 సం॥	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	వీధిలైట్లు రిపేరు నిర్వహణ	2 (ఇద్దరు)	2023-24 సం॥	ఒక్కొక్కరికి రూ.1000/-
3.	ప్రజారోగ్య నిర్వహణ స్వీపర్లు	16 గురు	2023-24 సం॥	ఒక్కొక్కరికి రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ సాధారణ నిధుల నిల్వల ప్రకారం జీతం ఇవ్వబడును.

సం॥ కె.లక్ష్మీ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ముస్తాబాద.

గ్రామపంచాయతీ కార్యాలయం, బి.బి.గూడెం
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.2/2023 **టెండరు ప్రకటన** **తేది : 23-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, బాహుబలేంద్రునిగూడెం పంచాయతీలో ది. 27-03-2023వ తేదీ మధ్యాహ్నం 1-00 గంట వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు లేబరు పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదేరోజు 2.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పనివేళలలో తెలుసుకోవలెను.

వ.నెం.	పనివివరములు	కావల్సినవారు	ధరావత్తు ఒక్కొక్కరికి
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ఒక్కరు	రూ.500
2.	పారిశుధ్య పనులకు	ఒక్కరు	రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒక్కరు	రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్ :- 1) పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

సం॥ దొప్పలపూడి జయలక్ష్మి
సర్పంచ్
బి.బి.గూడెం గ్రామపంచాయతీ

సం॥ కె.మారుతీప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
బి.బి.గూడెం గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, గొల్లనపల్లి
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.3/2023 **టెండరు ప్రకటన** **తేది : 23-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గొల్లనపల్లి పంచాయతీలో ది. 27-03-2023వ తేదీ మధ్యాహ్నం 3-00 గంట వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు లేబరు పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదేరోజు 4.00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పనివేళలలో తెలుసుకోవలెను.

వ.నెం.	పనివివరములు	కావల్సినవారు	ధరావత్తు ఒక్కొక్కరికి
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ముగ్గురు	రూ.500
2.	పారిశుధ్య పనులకు	ఇద్దరు	రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒక్కరు	రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్ :- 1) పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

సం॥ గణపవరపు శాంతి
సర్పంచ్
గొల్లనపల్లి గ్రామపంచాయతీ

సం॥ కె.మారుతీప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
గొల్లనపల్లి గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, చిక్కవరం
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.1/2023 **టెండరు ప్రకటన** **తేది : 23-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిక్కవరం పంచాయతీలో ది. 27-03-2023వ తేదీ ఉదయం 11-30 గంట వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు లేబరు పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదేరోజు 12.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పనివేళలలో తెలుసుకోవలెను.

వ.నెం.	పనివివరములు	కావల్సినవారు	ధరావత్తు ఒక్కొక్కరికి
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ఇద్దరు	రూ.500
2.	పారిశుధ్య పనులకు	ఇద్దరు	రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒక్కరు	రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్ :- 1) పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

సం॥ అన్నే లక్ష్మణరావు
సర్పంచ్
చిక్కవరం గ్రామపంచాయతీ

సం॥ కె.మారుతీప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
చిక్కవరం గ్రామపంచాయతీ

పోషణ్ పక్వాడా కార్యక్రమాలు

ప్రజాశక్తి-పెదపారుపూడి

సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.శివ నాగమణి,అనిత అన్నారు. మండలంలోని పెదపారుపూడి గురువిందగుంట గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్లలో పోషణ్ పక్వాడా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి కుమారి, ఎఎన్ఎం వాణి, మహిళా పోలీస్ నాగలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, స్కూల్ హెచ్ఎం ఝాన్సీ, అంగన్వాడీ

పెదపారుపూడిలో

గుడ్లవల్లేరులో

కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు, చిన్నారులు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ మన్నం పద్మావతి కోరారు. మండలంలోని వేమవరం గ్రామంలో గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి మాట్లాడారు. ఎంపిటిసి సభ్యులు పరసా స్వర్ణకుమారి, స్కూలు హెచ్ఎం, ఉపాధ్యాయులు, హెల్త్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.నవిత, బి.విజయ కుమారి, పి.శారద, పి.వెంకటేశ్వరమ్మ,ఎం.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

కొండాలమ్మ హుండీ ఆదాయం రూ.29.47 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారికి


హుండీలెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. 57 రోజులకుగాను రూ.29,47,159 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం తనిఖీ అధికారి కె.శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ గంగానమ్మ 48వ జాతర మహోత్సవం

ప్రజాశక్తి కోదూరు

కోదూరు ప్రజల ఇలవేల్పుగా విరాజిల్లుతూ భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి 48వ జాతర మహోత్సవానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కోదూరు ఎస్సై పి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. అలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. అవనిగడ్డ డిఎస్‌పి మహబూబ్ బాషా పర్యవేక్షణలో సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు, 80 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. జాతరలో డిజెల పేరుతో హడావుడి చేసినా, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పబోవని ఎస్ఐ హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో జాతర జరుపుకోవాలని సూచించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కోట యుగంధర్‌రావు పర్యవేక్షించారు.



ఫిర్యాదును అందజేస్తున్న జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ తదితరులు

రేబిస్ మందు ఎందుకు వేయరు?

వైద్య సిబ్బందిపై జడ్‌పిటిసి యాదవరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి-కోదూరు

కుక్కకాటుకు గురైన ఓ రోగికి కోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారంనాడు స్థానిక వార్డ్ మెంబర్ తోట గోపి రాబిస్ వ్యాక్సిన్ వేయాలని కోరగా ఒక్కరి కోసం వ్యాక్సిన్ ఓపెన్ చేయబోమని వైద్య సిబ్బంది చెప్పారు. నలుగురు ఉంటేనే వేస్తామని చెప్పడంపై సదరు వార్డ్ మెంబర్ గోపి ఆగ్రహం వ్యక్తం చేసి కుక్క కాటుకి ఒకేసారి నలుగురు వస్తారా అంటూ ప్రశ్నించారు. కొద్దిసేపు అనంతరం వచ్చిన అతను ప్రజాప్రతినిధి చెప్పడంతో అప్పుడు వ్యాక్సిన్ వేస్తామని చెప్పారు. ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదని రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోకుండా వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో గురువారం స్థానిక జడ్పిటిసి సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిసే మాధవరావు, వార్డ్ మెంబర్లు వెన్న ప్రసాద్, తోట గోపీలు గురువారం కోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్యాధికారి డాక్టర్ మౌనికతో మాట్లాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటనపై చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రజాప్రతినిధులకు డాక్టర్ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పరిసే మాధవరావులు వైద్య సిబ్బందిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఒక ప్రజా ప్రతినిధి వస్తేనే వ్యాక్సిన్ వేయడం సరికాదన్నారు. సామాన్య ప్రజలు గురించి పట్టించుకోరా? అని ప్రశ్నించారు. ముగ్గురు వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఇంకోసారి ఇలా జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బంది ఇలా ప్రవర్తిస్తుండటం దారుణమని ఖండించారు. వార్డ్ మెంబర్ తోట గోపి మాట్లాడుతూ రోగులు ప్రభుత్వ వైద్యశాలకు వస్తే వ్యాక్సిన్ లేదని చెప్పడం సరికాదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేశామన్నారు.

మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-కోదూరు

కోదూరు గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ జరుగు వెంకటేశ్వరరావు బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. వెంకటేశ్వరరావు మతి పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, కోదూరు మండల టిడిపి నేతలు బండే శ్రీనివాసరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం : ప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం

యువత క్రీడల్లో పాల్గొనాలని అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ వాలీబాల్ పోటీలు బుధవారం జరిగాయి. ఈ పోటీలను టి.ఎస్.ఆర్.కె ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ, ఉన్నతమైన స్థాయికి ఎదిగారన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ పోటీలను హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ స్పాన్సర్‌గా ఉన్నారు. ప్రథమ స్థానంలో గన్నవరం స్థానిక పోలీస్ జట్టు, ద్వితీయస్థానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్ పోలీస్ జట్టు, తృతీయ స్థానంలో హెచ్.సి.ఎల్ ఇండస్ట్రియల్ ఉద్యోగులు జట్టు విజయం సాధించాయి. ఈ పోటీలకు దావాజీగూడెం స్పందన మానసిక వికాస కేంద్రం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వారు బహుమతులు అందించారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ,కె.వి.ఆర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ కిషోర్, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్,

విజయం సాధించిన క్రీడాకారులు

విజయవాడ ఎసిబి సిఐ వెంకట రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గన్నవరం జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు క్రీడలలో రాణించి ఎంతో గన్నవరం రోటరీ క్లబ్ సెక్రటరీ గొట్టం రవి, ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన అమల్ దాస్, చెన్నారావు, పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక ప్రధాన సెంటర్లో మూల్పూరి జగదీశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు లయన్ మూల్పూరి సుధాకర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని లయన్స్ డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ గవర్నర్ గద్దె శేషగిరి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గద్దె శేషగిరి

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఎన్నో ఏళ్లగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దానిని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ, సభ్యులు వైపిసి ప్రసాద్, కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని వెంకట్రావు, ఈడుపుగంటి ఉమామహేశ్వరరావు, వల్లభనేని సుబ్బారావు, పి వెంకట్రావు, పులేటి విజయ్, సిహెచ్ రాజా, జి సుభాష్ చంద్రబోస్, ఏ వీరభద్రరావు, కె .రాధాకృష్ణ, డి.రామకృష్ణ, పి.విశ్వేశ్వరరావు, ఎస్.వరంధామయ్య, జె.మోహనరావు, ఎ.రామ్మోహన్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

ఉగాది పండుగ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో రేపల్లె పాయింట్ ఆటో యూనియన్ కార్మికులకు హెరిటేజ్ డీలర్ చిటాని వెంకటేశ్వరరావు, బూరేపల్లి కన్నయ్య, మాతంగి ఆనందరావు, లింగం శెట్టి వర్ధనచంద్రరావులు నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ

కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యూనియన్, గౌరవాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, గౌరవ సలహాదారులు వెనిగళ్ళ వసంతరావు, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, ఆటో యూనియన్ అధ్యక్షులు రావుల దావీదు, కార్యదర్శి వాసన వీరబాబు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

సంచార జాతులకు చదువుకునే అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

సంచార జాతుల పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సచివాలయంలో ప్రవీణ్‌ప్రకాష్‌ను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిత్యావసర వస్తువుల ఖర్చుల తీవ్ర పెరుగుదలతో మధ్యాహ్నం భోజన పథక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను బట్టి గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్‌చేశారు. ఉన్నత పాఠశాలలే కాకుండా అన్ని పాఠశాలల్లో నైట్ వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంచార జాతులకు చెందిన పిల్లలకు విద్యా సౌకర్యాలు అందించేలా ప్రత్యే

నేడు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం మండల స్థాయి ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్స్, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు గురువారం తెలిపారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని నిమ్మగడ్డ రవీంద్ర భవాని పర్యవేక్షణలో బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు తమ స్వంత రంగులు తెచ్చుకోవాలని కోరారు. ఆసక్తి కల మహిళలు చరవాణి : 9490798909లో సంప్రదించాలని కోరారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదులు వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. భవానీపురం సిఐ ఉమర్‌ను సస్పెండ్ చేయాలని, న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ధనుంజయుడు, న్యాయవాదులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, బిక్షమయ్య, రత్నబాబు, జె శ్రీనివాసరావు, వై రాజేంద్రప్రసాద్, బి నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని బి కన్వెన్షన్‌లో సామినేని విమలభాను ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. డాక్టర్ అబ్దుల్ కలాం అంతర్జాతీయ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ దంపతులు, గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్‌రావు, రాంకో సీనియర్ ప్రెసిడెంట్ రవిశంకర్ దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం అతిథులను రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, విమలభాను, సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు సన్మానించారు.

మిర్చి, మొక్కజొన్న పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో మిర్చి, మొక్కజొన్న పంట పొలాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దోనెపూడి శంకర్, జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ, అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జనచైతన్యయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-వత్సవాయి: తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన చైతన్య యాత్ర బహిరంగ సభకు సిపిఎం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత కోశాధికారి సాయిబాబు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, సిఐటియు మండల కార్యదర్శి బి రాము, నాగరాజు, బోతపల్లి బిక్షం, పెంటి వెంకయ్య, ఏసుపోగు వెంకటరత్నం, రత్నబాబు పాల్గొన్నారు.

రెండు పొక్లెయినర్లు సీజ్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: కొత్తూరు తాడేపల్లిలో అక్రమ మైనింగ్‌కు సిద్ధంగా ఉన్న రెండు ప్రొక్లెయినర్లను గురువారం అధికారులు సీజ్ చేశారు. పోలవరం కాలువ, అటవీ ప్రాంతం, కొండ, అసైన్డ్ ప్రాంతాల్లో తనిఖీలు చేసిన అధికారులు ప్రొక్లెయినర్లను సీజ్ చేశారు. రూరల్ తహసీల్దార్ జాహ్నవి సూచనలు మేరకు కేసు నమోదు చేశారు.

లారీని ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి మైలవరం: ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన పుల్లూరు వద్ద గురువారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాక చైతన్య (26), పాగోలు జాన్ ప్రణీత్ (24), ఆవులపాటి సాయిరాం, బంగారి సాయి వికాస్ ఉగాదిని పురస్కరించుకొని పాల్వంచ నుండి గుంటూరు జిల్లా సూర్యలంక బీచ్‌కు కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా పుల్లూరు హైస్కూల్ సమీపంలో ఆగి ఉన్న పార్సిల్ లారీని వెనకనుంచి ఢీకొనడంతో పాక చైతన్య అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలైన జాన్ ప్రణీత్ చికిత్స పొందుతూ మరణించాడు. మిగిలిన ఇద్దరికీ గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

భవానీ ఐలాండ్‌లో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం భవానీ ఐలాండ్‌లో బోటు రైడింగ్ చేస్తూ ఇద్దరు యువకులు ప్రమాదం బారిన పడ్డారు. అయితే సిబ్బంది స్పందించటంతో ప్రమాదం తప్పింది. తెలిసిన సమాచారం మేరకు బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా భవానీ ఐలాండ్‌కు యాత్రికులు తరలివచ్చారు. భవానీ ఐలాండ్‌లో కృష్ణానదిలో బంపర్ రైడ్‌కు ఇద్దరు యువకులు బయలుదేరారు. వేగంగా వెళ్తున్న బంపర్ రైడింగ్ ఒక్కసారిగా అదుపుతప్పి నదిలో పడిపోయింది. దీంతో యువకులు నీటిలో పడిపోయారు. అయితే ఆ యువకులు లైఫ్ జాకెట్స్ వేసుకోవడంతో ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈ ఘటన జరిగిన వెంటనే సంబంధిత నిర్వాహక సిబ్బంది స్పందించి యువకులను రక్షించి బంపర్ బోట్‌ను ఒడ్డుకు తరలించారు.

ఘనంగా ఉగాది సాంస్కృతికోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ

ఉగాది సందర్భంగా జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో వందలాది మందితో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాలు సాంస్కృతిక శోభను సంతరించుకున్నాయి. కవి సమేళనం, చిత్రకళా ప్రదర్శన, ప్రజాపాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం, రాజ్యాంగ శ్రవణం, మ్యాజిక్, నచ్చింది ఆడు వచ్చింది పాడు, సినిమా పాటల కచేరి, పుస్తకావిష్కరణ లాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. బాలోత్సవ్ భవన్‌లో జరిగిన కవి సమ్మేళనాన్ని కవి, కథకుడు కె.ఆనందాచారి ప్రారంభించారు. నృత్యకారుడు, కవి బూసురుపల్లి వెంకటేశ్వరరావు, సాహితీ ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజి, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి ఒ.శాంతి శ్రీ, అరసం జిల్లా కార్యదర్శి పరుచూరి అజయ్, విరసం రాష్ట్ర కార్యదర్శి అరసవల్లి కృష్ణ, సాహితీ విమర్శకురాలు బాలాంత్రపు ప్రసున్న తదితరులు పాల్గొని మాట్లాడారు. అనిల్ డ్యానీ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. చిత్రకళా ప్రదర్శనను జిజ్ఞాస ఇంటర్ ఫేస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వై.భార్గవ్ ప్రారంభించగా రచయిత ఆర్‌వి సుబ్బు నిర్వహించారు. ప్రజాపాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం కార్యక్రమం చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో నిర్వహించారు. ఇదే వేదికపై రాజ్యాంగ శ్రవణంపై జరిగిన కార్యక్రమానికి వి.ఫి.సొ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, సిద్దార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్‌బాబు మాట్లాడారు. జైభీం ఏక్సిస్ జస్టిస్ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ రాజ్యాంగం శ్రవణంను చదివి వినిపించారు. ప్రఖ్యాత ఇంద్రజాలకులు శ్రీక్రాంతికార్ ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. సినిమా పాటల కచేరిని ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు ప్రేమ్‌జి ప్రారంభించారు. మూడు గంటల పాటు నిర్విరామంగా పాటలు ఆలపించారు. నచ్చింది ఆడు వచ్చింది పాడు కార్యక్రమంలో ఆరు సంవత్సరాల 60 సంవత్సరాల వయస్సు ఉన్న ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమన పద్యాలకు బాలచిత్రకారులు వేసిన బొమ్మల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాల్లో సుమారు వెయ్యి మంది వరకు పాల్గొన్నారని జాషువా సాంస్కృతిక వేదిక నిర్వాహకులు గుండు నారాయణరావు, స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు.

ఆర్ట్ ప్రదర్శన

కవి సమ్మేళనం

నృత్య నీరాజనం

ఇంద్రజాల ప్రదర్శన

విజయవాడ రూరల్...

జగ్గయ్యపేటలో...

టిడిపి సంబరాలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేసిన పంచుమర్తి అనురాధ ఘనవిజయం సాధించడంతో ఎన్‌టిఆర్ జిల్లాలో పలుచోట్ల టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. గురువారం రాత్రి విజయవాడ రూరల్ గ్రామాల్లో, జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, భవానీపురం, గొల్లపూడి, పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున బాణసంచా కాల్చి, నృత్యాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కేకు కట్ చేశారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

భవానీపురంలో...

టిడిపి విజయంపై భవానీపురంలో పోస్టర్ విడుదల

తెలుగు సంస్కృతిని భావితరాలకు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని కలెక్టర్ రంజిత్ బాషా సూచించారు. జిల్లా యంత్రాంగం దేవాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యలో బుధవారం స్థానిక బచ్చుపే పేట వెంకటేశ్వరస్వామి వారి దేవస్థాన కళ్యాణ మండపంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ముడా ఛైర్ పర్సన్. నాగ వెంకట దుర్గాభవాని ముఖ్య అతిథులుగా హాజరై ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేదపండితులను, అర్చక స్వాములను, కవులను ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనం పలికారు. తొలుత కలెక్టర్ ఆహుతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. విష్ణుభొట్ల నాగవెంకట నారాయణశర్మ ఆవధాని, షణ్ముఖ విశ్వనాథశర్మ అవధాని వేద పఠనం చేశారు. విష్ణు భొట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాటి పంచాంగ శ్రవణం చేశారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల్లో నిష్టాతులైన అర్చక స్వాములను, వేద పండితులను ఘనంగా సత్కరించారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా దేవదాయ అధికారి హరనాథబాబు, బందరు ఆర్‌డిఒ ఐ.కిషోర్ వేడుకలను పర్యవేక్షించారు. తొలుత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిటిడబ్ల్యుఒ ఫణి ధూర్జటి స్వాగతం పాత్రికేయులు ముదిగొండ శాస్త్రి వ్యాఖ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గాజుల శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, జిల్లా రవాణా అధికారి సీతాపతిరావు, తహశీల్దార్ డి.సునీల్‌బాబు, వివిధ దేవాలయాల ఈవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

క కార్యాచరణ. రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బూరా రాజశేఖర్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో పంచాంగ పఠనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి సన్నిధిలో ఉగాది సందర్భంగా అమ్మవారి అనివేటి మండపంలో బ్రహ్మశ్రీ జెపివిఎన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పంచాంగ ప్రతులు అందజేశారు. ఆలయ చైర్మన్ శేషం గోపి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు, పాలకమండలి సభ్యులు పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకటరావు, బాడిగ లీలా సౌజన్య, నారే పాలెం వెంకట నిర్మల, డోకాల భాగ్యలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.



కొండాలమ్మ ఆలయంలో పంచాంగ పఠనం జరుగుతున్న దృశ్యం

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

మొవ్వ : శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద బుధవారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో కూచిపూడి శ్రీ సిద్ధేంద్రయోగి కళాపీలఠం విద్యార్థినుల నృత్య ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ సారథ్యంలో కళాపీఠం విద్యార్థినులు తమ నృత్య ప్రదర్శనలతో ఆహూతులను సమ్మోహన పరిచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహ పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్న ఉగాది వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు, ఇతర పథకాలపై అంశాలను కథాంశంగా కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ రూపకల్పన చేసిన నృత్యరూపకాన్ని ప్ల కార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థినులు చేసిన అత్యద్భుత కళాప్రదర్శన ఆహూతులను మైమరపింపచేసింది. ఈ సందర్భంగా కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణతో పాటు విద్యార్థినులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందించి జ్ఞాపికలు ,ప్రశంశాపత్రాలను అందించారు.

26న చిరుధాన్యాలపై సదస్సు

అవనిగడ్డ : ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు తమ క్షేత్రంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గాంధీ క్షేత్రం అభివృద్ధి కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రైతు నేస్తం ఫౌండేషన్ సహకారంతో పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన కృషి రత్న డాక్టర్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

శిలువ మార్గం యాత్ర

ఉంగుటూరు : మండలంలోని మానికొండలోని ఆర్‌సిఎం విశ్వాసులు బహిరంగ శిలువ మార్గం యాత్రను గురువారం నిర్వహించారు. సంఘపెద్దలు మరియదళ సభ్యులు, మాలదారులు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు

నేడు మినీ జాబ్ మేళా

ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఎస్ఈ ఈడీఏపీ ఆధ్వర్యంలో ఉయ్యూరులో శుక్రవారం మినీజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గురువారం ఓప్రకటనలో తెలిపారు. స్థానిక బస్ డిపో సమీపాన శ్రీలంకకాలనీలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

వైసిపిని సాగనంపాలి : బోడే

ఉయ్యూరు : ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో పేద, మధ్యతరగతి ప్రజల జేబులు కొల్లగొడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బోడెప్రసాద్ అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గురువారం సాయిపురం, జబర్లపూడి గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సాయిపురం సర్పంచ్ జాన్ బాషా, జబర్లపూడి సర్పంచ్ ప్రసాద్, ఆకునూరు సర్పంచ్ వసంతకుమార్, పార్టీ నాయకులు పోతురెడ్డి, యుగబాబు తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే-అవుట్లపై నివేదిక ఇవ్వండి

ఉయ్యూరు : ఉయ్యూరులో అన్నధికార లే-అవుట్లపై మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్లను నివేదిక కోరుతూ మున్సిపల్ శాఖ అదనపు కార్యదర్శి ఎం.ప్రతాపరెడ్డి ఉత్తర్వులు జారీచేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉయ్యూరులో 2011 నుంచి అనధికార లే-అవు ట్లపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విచారణ జరిపి రూ.7,19,59,500 వసూలుకు నివేదిక ఇచ్చినా పట్టించుకోని వైనాన్ని 7-02-2020న రాష్ట్ర లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు మేర ఈవిషయమై విచారణకు లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఆదేశించారు. 21 మంది నగరపంచాయతీ కమిషనర్లు, 12 మంది టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలకు లోకాయుక్త మున్సిపల్ శాఖను ఆదేశించారు. సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని లోకాయుక్త ఆదేశాల మేర ప్రతాపరెడ్డి నివేదిక కోరినట్టు తెలిపారు.

27 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి స్కూల్ ఎడ్యుకేషన్, అనీమియా, గడప గడపకు మన ప్రభుత్వం, స్పందన, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లా ప్రగతి వివరించారు. అనంతరం కలక్టర్ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలలో అనీమియా నివారణకు, సుస్థిరాభివద్ధి లక్ష్యాల సాధనలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. బరువు తక్కువ పిల్లలు, ఎత్తు తక్కువ పిల్లల్లో ఆయా లోపాల నివారణకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కింద అందిస్తున్న పోషకాహారం నూరు శాతం తీసుకునేలా చూడాలని, నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో డ్రాప్ వుట్స్ గుర్తించిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించుటకు, తద్వారా డ్రాపుట్స్ తగ్గించటానికి కృషి చేయాలన్నారు. నాడు-నేడు కింద జిల్లాలో రెండో దశలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ గీతాబాయి, డిఇఒ తాహెరా సుల్తానా, ఐసీడీఎస్ పీడీ ఎస్.సువర్ణ, డిఎల్‌డిఒ సుబ్బారావు, సిపిఒ వై.శ్రీలత, డిఆర్‌డిఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

పెదపారుపూడి : మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో కోడిపందాల శిబిరాలపై బుధవారం పోలీసులు మెరుపు దాడి చేశారు. పెదపారుపూడి ఎస్సై పి.నాగ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. యలమర్రు డొంకలో 6 మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు కోడి పుంజులతోపాటుగా వారి వద్ద నుంచి రూ.6170ను స్వాధీనం చేసుకున్నారు. వెంట్రప్రగడ గ్రామంలో ముదునూరు రోడ్డులో నలుగురు వ్యక్తులు, ఒక కోడిపుంజు, రూ.3120 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

వంశీ రూ.20 వేల తక్షణ సహాయం

గన్నవరం(ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం పొణుకుమాడులో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిల్లు పూర్తిగా దగ్ధమై రూ.5 లక్షల ఆస్తి నష్టం సంభవించిన సంఘటన గురువారం జరిగింది. ఆ గ్రామానికి చెందిన కడవకొల్లు కోటేశ్వరమ్మ, కడవకొల్లు వెంకటలక్ష్మిల పూరిల్లు కాలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. ఇంట్లోని సామగ్రి, బట్టలు, కొంత డబ్బులు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున రెండు కుటుంబాలకు రూ.20 వేలు పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు ఆర్‌విఆర్, గుడిసే బాలస్వామి, ఉంగుటూరు సర్పంచ్ వరప్రసాద్, పొణుకుమాడు సర్పంచ్ అన్నే సుబ్బలక్ష్మి, పార్టీ నాయకులు రమేష్, రాజేంద్రప్రసాద్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కుటుంబాలకు ప్రభుత్వం నుంచి పక్కా ఇల్లు మంజూరు చేయించడానికి ఎమ్మెల్యే వంశీ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోండి

గుడివాడ : రంజాన్ మాసంలో మసీదుల వద్ద పూర్తిస్థాయిలో శానిటేషన్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైసీపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీసాహెబ్, నాయకులు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణను కలిసి కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ మేరుకు అలీ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతుందన్నారు. పట్టణంలోని అన్ని మసీదు వద్ద బ్లీచింగ్ చేయించాలని, శానిటేషన్ పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకలు తదితరులు పాల్గొన్నారు.

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

ఘంటసాల : ఘంటసాలలోని శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వరస్వామివారి హుండీల ఆదాయం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ వాసు గురువారం తెలిపారు. మచిలీపట్నం దేవాదాయ, ధర్మదాయ శాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనాల్సిందిగా కోరారు.

టిడ్కో గృహాలు ఎప్పుడిస్తారు? : రావి

గుడివాడ : గుడివాడ ప్రజలకు టిడ్కో ఇల్లు జగనన్న పుట్టినరోజుకు పంపిణీ చేయకపోతే రాజీనామా చేస్తానన్నా మాజీ మంత్రి కొడాలి నాని, నీ రాజీనామా ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. దింట్యాల రాంబాబు, వాసే మురళీ, అసిలేటి నిర్మల, పంద్రాజు సాంబశివరావు, కంచర్ల సుధాకార్, నీరుడు సురేష్, అడుసుమిల్లి శ్రీనివాసరవావు, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, నాగరాజు, తాడంకి మరియదాసు, జెబిన్, వీరబద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలి : వర్ల

